అభివృద్ధిని చూసి ఓటెయ్యండి

● ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి


దివ్యాంగుడితో కారుగుర్తుకు ఓటువేయాలని కోరుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల రూరల్: ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గద్వాల ప్రాంతం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, రాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ పదేళ్ల బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో గద్వాల ప్రాంతం పెద్ద ఎత్తున అభివృద్ధి సాధించిందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన నివాసంలో గద్వాల నియోజకవర్గంలోని గద్వాలపట్టణం, గట్టు, కేటీదొడ్డి, ధరూరు, మల్దకల్, గద్వాల మండలాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించి ప్రజలను నిండాముంచేసిందన్నారు. దీనికి నిదర్శనమే ఆ ప్రాంత రైతులు మనప్రాంతానికి వచ్చి కాంగ్రెస్ పార్టీ నాయకుల మోసాలను ఎండగడుతున్నారన్నారు. గడిచిన పదేళ్ల బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో నెట్టెంపాడు ప్రాజెక్టు ద్వారా 1.50 లక్షల ఎకరాలకు సాగునీరు, గట్టు ఎత్తిపోతల పథకం, ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు వద్ద పార్కు ఏర్పాటు, మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీ, గద్వాల పట్టణంలో ఇంటిగ్రేడ్ మార్కెట్, ఇండోర్ పార్కు, కొత్తబస్టాండు నిర్మాణం, నూతన కలెక్టరేట్, నూతన జిల్లా పోలీసుకార్యాలయం ఇలా అనేక అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆసరా పింఛన్, రైతు బంధు సాయం పెంచడంతో పాటు, అసైన్డ్‌భూము లున్న సదరు రైతులకు యాజమాన్య హ క్కులు కల్పించడం వంటి బృహత్తర పథకాలను అమలు చేయనున్నట్లు తెలిపారు.

దళితుల అభ్యున్నతికి..

బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో దళితుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులను ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేసేందుకు సీఎం కేసీఆర్ దళితబంధు అనే బృహత్తర పథకాన్ని అమలు చేశారని వివరించారు. ఈ ఆలోచన 50ఏళ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ పార్టీకి గుర్తుకు రాకపోవడం దురదృష్టకరమన్నారు. అందరు బీఆర్‌ఎస్ పార్టీ కారుగుర్తుపై ఓటేసి గెలించాలని కోరారు.


పట్టణంలో ప్రచారానికి తరలివచ్చిన జనం


దళిత సమ్మేళనానికి హాజరైన దళితులు

మత్స్యకారుల సంక్షేమం..

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మత్స్యకారులను ఓట్లు వేయించుకునే యంత్రాలుగా మాత్రమే ఉపయోగించుకున్నారని, వారి సంక్షేమం, అభివృద్ధి కోసం చేసిందేమీ లేదని ఎమ్మెల్యే అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో మత్స్యకారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం పట్టణంలోని ఓప్రైవేటు ఫంక్షన్‌హాల్లో వీరశైవ లింగాయత్ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు.

గడిచిన పదేళ్ల కాలంలో గద్వాల పట్టణాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేసుకున్నామని మరోసారి బీఆర్‌ఎస్ పార్టీని గెలిపించి పట్టణ అభివృద్ధికి దోహదపడాలని ఎమ్మెల్యే అన్నారు.

ధరూరు: గద్వాల ముద్దుబిడ్డ బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి గెలిస్తేనే అభివృద్ధి సాధ్యమని మండల జెడ్పీటీసీ సభ్యురాలు పద్మావెంకటేశ్వరరెడ్డి అన్నారు. నీలహళ్లిలో ప్రచారం నిర్వహించారు.

అభివృద్ధి చేసిన బీఆర్‌ఎస్‌కు వేయాలని మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ గడ్డం కృష్ణారెడ్డి అన్నారు. కేటీఆర్ యువ సేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కృష్ణకుమార్‌రెడ్డి, మండల అధ్యక్షులు డీఆర్ విజయ్ కుమార్‌తో కలిసి ధరూరు మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు.

కేటీదొడ్డి: అన్ని వర్గాల ప్రజలకు పారదర్శక పాలన, సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని ప్రతి ఒక్కరు బలపరచాలని మండల అధ్యక్షుడు ఉరుకుంద అన్నారు. మండల కేంద్రంలోని ఇంటింటి ప్రచారం చేశారు.

ఆత్మగౌరవం కోసం ఎన్నికలు

● ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్

అలంపూర్/అలంపూర్ రూరల్/అయిజ/ఎర్రవల్లి చౌరస్తా: అహంకారానికి, ఆత్మ గౌరవానికి అలంపూర్ నియోజకవర్గంలో ఎన్నికలు నిర్వహిస్తున్నారని, అలంపూర్ ని యోజకవర్గం ప్రజలు ఎటువైపు నిలబడుతారో ఆ లోచన చేయాలని ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆ యన మాట్లాడారు. అహంకారాన్ని ఓడించి ఆత్మగౌరవాన్ని కాపాడుకుందామన్నారు. అలంపూర్‌లో మారుతున్న రాజకీయ పరిస్థితుల్లో అలంపూర్ ని యోజక వర్గ ప్రజలు బాగుపడాలా? లేదంటే చల్లా బీఆర్‌ఎస్ నేతవద్ద పనిచేసే నలుగురు వ్యక్తులు బాగుపడాలా? అనే ప్రశ్న అలపూర్ నియోజకవర్గం ప్రజల మధ్య ఉత్పన్నమైందన్నారు. ఇప్పుడున్న ఎమ్మెల్సీ గతంలో ఎమ్మెల్యేగా ఉన్నాడని, ఆయన దగ్గరున్న అనుచరులు ఆనలుగురు ఏంచేస్తారని స్పష్టమైన చిత్రం అలంపూర్ నియోజకవర్గ ప్రజలకు తెలుసని ఆయన అన్నారు. అలంపూర్ నియోజకవర్గ సంక్షేమంగా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించడం ఒక్కటే మార్గమని, ప్రజలు గ్రహించాలన్నారు. తాను నిజాయితీగా నాలుగున్నర సంవత్సరాలు పనిచేశానని, మరో ఐదు సంవత్సరాలు అధికారంలో లేకపోయినా ఎలాంటి అవినీతి చేయలేదని, నిజాయితీగా ఉన్నట్లు తెలిపారు. ఇటువైపు నిజాయితీ ఉంటే అటువైపు నియంత ఉన్నాడని ఎవరు కావాలో అలంపూర్ నియోజకవర్గం ప్రజలు ఆలోచన చేసుకొని హస్తం గుర్తుకు ఓటువేసి తనను గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి వెనుక ఉన్న పెద్దమనిషి తెరవెనుక ఉండి కులాల మధ్య, మతాలమధ్య చిచ్చుపెడతూ ధనబలంతో మద్యం మత్తులో జనాన్ని ఓట్లు వేయించుకునేందుకు చేస్తున్న ప్రయత్నం దురదృష్టం, దుర్మార్గమని అన్నారు. బీఆర్‌ఎస్ అ భ్యర్థి విజేయుడు పై కోర్టులో వేసిన కేసు వాయిదా 2 లేదా 5వ తేదీన ఉందని, విజేయుడు వేసిన నామినేషన్ చెల్లదని కోర్టు స్పష్టంగా తీర్పునివ్వబోతుందన్నారు. విజేయుడు ఎన్నికైనా, ఎన్నిక కాకపోయినా ఆయన నామినేషన్ చెల్లదని, ఆయనకు వేసిన ఓటు బంగాళా ఖాతంలో వేసినట్లే అ న్నారు. హస్తం గుర్తుకు ఓటువేసి అలంపూర్ నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడాలని కోరారు.

పేదలకు భరోసా

కాంగ్రెస్‌తోనే పేదలకు భరోసా లభిస్తోందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సంపత్‌కుమార్ అన్నారు. పట్టణంలోని టూరిజం హోటల్‌లో అలంపూర్ మాజీ ఎమ్మెల్యే నాగన్న కుమార్తె సత్యావతి శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ అభ్యర్థి సంపత్ కుమార్ ఆమెకు పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే మొగ్గు చూపుతున్నారని, ఈ సారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఏఐసీసీ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సంపత్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని కాశీపూర్, శింగవరం-1, శింగవరం-2 గ్రామాల్లో శనివారం సంపత్ ప్రచారం నిర్వహించారు. వారితో పాటు మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్‌రెడ్డి, మందా శ్రీనాథ్ అలంపూర్ మున్సిపాలిటీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదల జీవితాలు మారుతాయని మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ సతీమణి మహాలక్ష్మి అన్నారు. ఎర్రవల్లి మంగలంలోని పుటాన్‌దొడ్డి, జింకలపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

మాట్లాడలేని వ్యక్తులను గెలిపిస్తే అదోగతి

బీఆర్‌ఎస్ అభ్యర్థి విజేయుడు ఎమ్మెల్యే పదవికి అనర్హుడని, చదువురాని వ్యక్తికి బీఆర్‌ఎస్ అధినేత బీఫాం ఇచ్చారని మాజీ ఎమ్మెల్యే కొత్తకోట ప్రకాష్ రెడ్డి అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన కార్యర్తలతో సమావేశం నిర్వహించారు. అలంపూర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సంపత్‌కుమార్ ఎమ్మెల్యే పదవికి అన్ని రకాల యోగ్యుడని అన్నారు. అలంపూర్ నియోజకర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

శాంతినగర్: ఆయా మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు శాంతినగర్ పార్టీ క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇటిక్యాల మండలం వల్లూరుకు చెందిన రవికుమార్‌రెడ్డి అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. రాజోళి మండలం తుమ్మలపల్లి, అయిజ మున్సిపాలిటీ తెలుగుపేట, వడ్డేపల్లి మాజీ ఉపసర్పంచ్ సుఖవాసి ప్రసాద్‌బాబు, అయిజ సూర్యచంద్ర ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి సంపత్‌కుమార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.


జెడ్పీటీసీని కంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న సంపత్


జింకలపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే సతీమణి

క్లుప్తంగా

చెక్‌పోస్టు వద్ద వాహనాల తనిఖీ



కేటీదొడ్డి: ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో పోలీసులు వాహనాలు ముమ్మరంగా తనిఖీ చేపట్టారు. శనివారం మండలంలోని రాష్ట్ర సరిహద్దు నందిన్నె చెక్ పోస్టు వద్ద ఎక్సైజ్ సీఐ ఖలీద్ ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కర్ణాటక రాష్ట్రాల నుంచి తెలంగాణలోకి మద్యం, లిక్కర్, డబ్బు రాకుండా అధికారులు గట్టి బందోబస్తు చేపట్టారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది చక్రవర్తి, ఐటీబీపీ పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.

మద్యం స్వాధీనం



గట్టు: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం రాత్రి తనిఖీలో ఎక్సైజ్ అధికారులు బోయలగూడెం, మాచర్ల గ్రామాల శివారుల్లో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ గోపాల్ తెలిపారు. ఎక్సైజ్ సీఐ కథనం మేరకు.. ఎస్‌ఐ రాజేందర్ బృందం బోయలగూడెం గ్రామానికి చెందిన దళిత తిమ్మప్ప ఇంట్లో సోదాలను నిర్వహించగా మద్యం సీసాలు లభించాయి. మాచర్ల చెరువు కట్ట దగ్గర తనిఖీ నిర్వహిస్తున్న క్రమంలో చాకలి లక్ష్మయ్య, చెంద్రాయుడు 3 కాటన్లలో మద్యం సీసాలను తరలిస్తుండగా పట్టుకున్నట్లు సీఐ తెలిపారు. ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

మొక్కజొన్న ట్రాక్టర్‌ను ఢీకొట్టిన డీసీఎం

ఉండవెల్లి: మండలంలోని జాతీయ రహదారిపై కంచుపాడు శివారులో మొక్కజొన్న లోడ్‌తో ట్రాక్టర్ వెళ్తుండగా వెనక నుంచి డీసీఎం ఢీకొట్టడంతో మొక్కజొన్న సంచులు చెల్లచెదురై రోడ్డుపై పడ్డాయి. ట్రాక్టర్ రోడ్డు కిందకు వెళ్లిపోయింది. ఉండవెల్లి గ్రామానికి చెందిన ట్రాక్టర్‌గా గుర్తించారు. డ్రైవర్‌కు ఎలాంటి గాయాలు కాలేదు. ట్రాక్టర్‌ను ఢీకొట్టిన డీసీఎం కనిపించ లేదు.

యువతకు క్రీడాకిట్ల పంపిణీ



అలంపూర్ రూరల్: మండలంలోని కాశీపూరంలో శనివారం యువకులకు మాజీ సర్పంచ్, బీఆర్‌ఎస్ యువ నాయకులు దివాకర్‌గౌడ్ క్రీడాకిట్లను పంపిణీ చేశారు. యువకులు క్రికెట్, వాలీబాల్ కిట్లు కావాలని కోరడంతో ఆయన యువకులకు కిట్లను అందజేసినట్లు తెలిపారు.

కోదండరామ ఆలయ నిర్మాణానికి భూమి


అలంపూర్ చౌరస్తాలో ఆలయాల నిర్మాణానికి భూమి చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

అలంపూర్: కోదండరామ, శివాలయ ఆలయాల నిర్మాణానికి భక్తులు భూమి పూజ చేశారు. అలంపూర్ చౌరస్తాలోని అభయాంజనేయ స్వామి ఆలయ వద్ద శనివారం కోదండరామ, శివాలయ నూతన ఆలయ నిర్మాణానికి భక్తులు భూమి పూజ చేశారు. దాతల సహకారంతో కోదండరామ, శివాలయాల నిర్మాణం చేపడుతున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆరు దశాబ్దాలుగా ఆలయాల నిర్మాణం చేపట్టడం ఇదే తొలిసారిగా జరుగుతున్నట్లు పేర్కొన్నారు. ఆలయ నిర్మాణంలో దాతలు సహకారం అందించాలని ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఆదిశిలా క్షేత్రంలో భక్తుల ప్రత్యేక పూజలు

మల్దకల్: మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న ప్రధాన దేవాలయాల్లో భక్తులు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్దకల్ స్వయంభూ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి, సద్దలోనిపల్లి కృష్ణస్వామి, కుర్తిరావులచెర్వు గట్టు తిమ్మప్ప, శేషంపల్లి శివసీతా రామస్వామి, చర్లగార్లపాడు వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మధుసూదనాచారి, రమేషాచారి, రవిచారిలు స్వామి వారికి అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆదిశిలా క్షేత్రంలో అన్నదానం సురేష్ శెట్టి దంపతులు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు అరవిందరావు, చంద్రశేఖర్ రావు, మండల నాయకులు మధుసూదన్‌రెడ్డి, సీతా రామిరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ సిబ్బంది ఉరుకుంద, శ్రీను, రంగస్వామి, కృష్ణ ఉన్నారు.


ఆదిశిలా క్షేత్రంలో పూజలు చేస్తున్న భక్తులు

ధరూరు: మండలంలోని కోతులగిద్ద గ్రామ శివారులోని అరణ్యేశ్వరస్వామి ఆలయంలో కార్తీకమాస పూజలు నిర్వహించారు. అనంతరం గుట్టపై ఆలయం ముందు చిన్నారులు, భజన మండలి సభ్యులు ప్రత్యేక భజనలు కొనసాగిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాసరావు తెలిపారు.

సీ-విజిలేయండి

శాసన సభ ఎన్నికల్లో ఎవరైనా నగదు, మద్యం, మాదక ద్రవ్యాలు, ప్రలోభ పెట్టే వస్తువుల పంపిణీ, కులమత ద్వేషాలను రెచ్చగొట్టే ప్రసంగాలు, ఓటర్లకు బెదిరించుట, అసత్య ప్రసారం, ఓటర్ల రవాణా వంటి వాటిపై ఫిర్యాదు చేసేందుకు ఎన్నికల సంఘం సీ-విజిల్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. పై అంశాలపై ఫొటోలు, వీడియోలు తీసి ఈ యాప్‌లో అప్‌లోడ్ చేస్తే ఫ్లయింగ్ స్క్వాడ్ టీం 15నిమిషాల్లో ఫిర్యాదులో తెలిసిన స్థలానికి చేరుకుంటారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘన జరినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. ఈ మేరకు సీ-విజిల్ ద్వారా ఫిర్యాదు చేసే అంశాలను పొందుపరుస్తూ గద్వాల పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.



– గద్వాల అర్బన్

జోరుగా ఎన్నికల ప్రచారం

- ఉండవెల్లి మండలంలోని తక్కశిల, ప్రాగటూరు, మారమునగాల, గ్రామాల్లో బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రసన్నకుమార్ ప్రచారం నిర్వహించారు.
- బీఆర్‌ఎస్ పార్టీకి ఓటు వేయాలని జెడ్పీటీసీ బాసు శ్యామల, తుమ్మలపల్లి సర్పంచు చెన్నరాయుడులు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శనివారం తు మ్మలపల్లి గ్రామంలో ప్రచారం చేశారు.
- ఎర్రవల్లి, ఇటిక్యాల మండలాల్లో శనివారం ఆయా పార్టీల శ్రేణులు ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు.

వైభవంగా శ్రీనివాసుడి కల్యాణం



నారాయణపేట రూరల్: మండలంలోని సింగారంలో శనివారం శ్రీనివాసుడి కల్యాణం వైభవంగా కొనసాగింది. శ్రీ చింతలరాయుడి ఆలయం వద్ద బ్రాహ్మణుల వేద మంత్రోచ్ఛరణల మధ్య పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించి అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ నర్సింహారెడ్డి, మాజీ ఎంపీపీ సులోచనమ్మ, భాస్కర్, బాలరాజు, శ్రీనివాస్‌రెడ్డి, హన్మంతు, భజన మండలి సభ్యులు, చిన్నారులు పాల్గొన్నారు.

అందుబాటులో వరి విత్తనాలు

దామరగిద్ద: యాసంగి సాగుకు రైతులకు అవసరమైన వరి, జొన్న, పెసర తదితర విత్తనాలు అందుబాటులో ఉన్నాయని విత్తనాలు తెలంగాణ స్టేట్ సీడ్ కార్పొరేషన్ ఉమ్మడి మహబూబ్‌నగర్ (టీఎస్ సీడ్స్) జిల్లా రీజినల్ మేనేజర్ రాజీవ్ శనివారం తెలియజేశారు. మహబూబ్‌నగర్, వనపర్తి గోడౌన్‌ల ద్వారా ఆగ్రోస్ రైతుసేవాల కేంద్రాలకు, పీఏసీఎస్ కేంద్రాలకు తరలించి అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. వరి రకాల్లో కేఎన్ఎం-118, జేజీఎల్-24423, ఎంటీయు-1010 రకాల వరి విత్తనాలు 25 కేజీల బస్తా రూ. 880.50లకు అభిస్తుందన్నారు. సన్నరకాల్లో కేఎన్ఎం1638 25 కేజీల బస్తా రూ 880.50 కి లభిస్తుందన్నారు. పెసర 4కేజీల బస్తా రూ. 432, మినుములు 4 కేజీల బస్తా రూ. 424లకు కంది 4కిలోల బస్తా రూ. 452 లకు లభిస్తుందన్నారు. కావాల్సిన రైతులు మండల కేంద్రాల్లోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల్లో, పీఏసీఎస్ కేంద్రాలో సంప్రదించాలని కోరారు. వివరాలకు రైతులు 9849908753, 9492727142, నంబర్లకు 9440750072 నంబర్ ద్వారా సంప్రదించాలని కోరారు.

సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

కోస్గి: భగవాన్ సత్యసాయి బాబా జయంతి సందర్భంగా శనివారం సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. స్థానిక ప్రజ్ఞా జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఈ రక్తదాన శిబిరంలో 37మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో సమితి ప్రతినిధులు విష్ణు, వెన్న శేఖర్ తోపాటు పలువురు పాల్గొన్నారు.

నడిగడ్డను సస్యశ్యామలం చేశాం



ధరూరు: తాను 2004లో ఇండిపెండెంట్‌గా గెలిచి హైదరాబాద్ వరకు పాదయాత్ర చేసి నెట్టెంపాడు సాధించానని, అప్పటి నుంచి ఇప్పటి వరకు పిడికెడు మట్టి తీసిన నాయకులెవరైనా ఉంటే చెప్పాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అ న్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చే సిన మహిళా ఆశీర్వాద సభలో ఆమె మాట్లాడారు. బీజేపీ అభ్యర్థి శివారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లు రెండూ ఒక్కటేనన్నారు. వారికి ఓటు వేస్తే నియోజకవర్గ ప్రజలను సర్వ నాశనం చేస్తారన్నారు. కార్యక్రమంలో రాంచంద్రారెడ్డి, రామాంజనేయులు, సంజీవ్ భరద్వాజ, రాజేష్, వెంకటేశ్వర్‌రెడ్డి, వైండింగ్ రాములు, ఉప్పేరు అంజురెడ్డి, ప్రతాప్, హన్మంతరాయ, నర్సింహులు, వేమారెడ్డి, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

వ్యాపారస్తులకు అండగా ఉంటా



అయిజ: పట్టణంలో వ్యాపారం చేసుకునే వారు ఎవ్వరికి చందాలు ఇవ్వరాదని, ఎవరైనా చెందాలు అడిగితే తనకు ఫిర్యాదు చేయాలని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని రెడ్డి కమ్యూనిటీ హాల్లో వ్యాపారులతో సమావేశమయ్యారు. తూంకుంటలో అలంపూర్ నియోజకవర్గం బీఆర్‌ఎస్ అభ్యర్థి విజేయుడిని గ్రామ ప్రజలు అడ్డుకున్నారు. గతంలో ఉన్న ఎమ్మెల్యే తాను కాదని, తనను గెలిపిస్తే అభివృద్ధి పనులు చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి చెప్పి ప్రచారం ముగించుకొని వెళ్లాడు.

బీఆర్‌ఎస్‌కు ఓటమి భయం పట్టుకుంది



గద్వాల అర్బన్: బీఆర్‌ఎస్ పార్టీకి ఓటమి భయం పట్టుకుందని కాంగ్రెస్ అభ్యర్థి సరిత, కాంగ్రెస్ గద్వాల ఎన్నికల కో ఆర్డినేటర్ సత్యారెడ్డి ఆరోపించారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పదేళ్ల బీఆర్‌ఎస్ ప్రభుత్వహయాంలో ప్రజలు ఎంతో అష్టకష్టాలు పడ్డారని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకంలో కమీషన్లు దండుకున్నారని ఆరోపించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. సీఎం కేసీఆర్ దళిత ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి మోసం చేశారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని ఆరోపించారు. కాంగ్రెస్ నాయకులపై ఐటీ దాడులు చేయిస్తున్నారని మండిపడ్డారు. రాబోయే రోజుల్లోనే బీఆర్‌ఎస్‌కు ప్రజలు తగిన బుద్ధి చెప్తారన్నారు. కాంగ్రెస్ గెలుపు ఖాయమన్నారు.

మాంటిస్సోరిలో ఘనంగా వేడుకలు


చిన్నారుల నృత్య ప్రదర్శన


కవాతులు నిర్వహిస్తున్న విద్యార్థులు

అలంపూర్: అలంపూర్ పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో ఇన్వెస్టిట్యూర్ వేడుకను శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగలక్ష్మి జ్యోతి ప్రజ్వలన వేడుకలను ప్రారంభించారు. విద్యార్థులను నాలుగు విభాగములుగా విభజించి కార్యక్రమాలు నిర్వహించారు. వే డుకల్లో భాగంగా విద్యార్థులు కవాతులను ప్ర ద ర్శించారు. పీఈటీలు, అధ్యాపక బృందం క్రీడా జ్యో తిని వెలిగించారు. పాఠశాల చిన్నారులు నృత్యం, నాట్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనల్లో శివతాండవ నృతం, కర్రసాము, యోగాలతో అలరింపజేశారు. విద్యార్థి వ్యక్తిత్వ వికాసానికి మార్గదర్శకాలను సూచించారు. అనంతరం పాఠశాల డైరెక్టర్ కేఎన్‌వీయువీ రవి ప్రకాశ్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభా పాటవాలకు, మానసిక వికాసానికి శారీరక విన్యాసాలు, సాంస్కృతిక ప్రదర్శనలు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఉన్నారు.

వాల్మీకిలను మోసం చేసిన కేసీఆర్

మానవపాడు: భారత్ రాష్ట్ర సమితి అధికారంలోకి వస్తే వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చుతామని మేనిఫెస్టోలో పెట్టి వాల్మీకి బోయల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఇచ్చిన హామీని తుంగలో తొక్కి వాల్మీకి బోయలను మోసం చేశాడని రాష్ట్ర వాల్మీకి బోయ ఐక్య కార్యాచరణ కమిటీ అధ్యక్షుడు మద్దిలేటి తెలిపారు. శనివారం మండలంలోని చిన్నపోతులపాడులో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఇతర రాష్ట్రాలు పంజాబ్, ఢిల్లీ, కర్ణాటక తదితర ఏజెన్సీ ప్రాంతాలలో వాల్మీకి బోయలు ఎస్టీ జాబితాలో ఉన్నారని, తెలంగాణ రాష్ట్రంలో ఎస్టీ జాబితాలో చేర్చుతామన్న కేసీఆర్ వాల్మీకిలను మోసం చేశారని విమర్శించారు. ఓట్ల కోసం అలంపూర్, జోగుళాంబ గద్వాల, వనపర్తి, నారాయణపేట, మక్తల్, నాగర్‌కర్నూల్‌లలో వాల్మీకి బోయలకు అధిక సంఖ్యలో ఓట్లు వేయించుకోవడానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని వాల్మీకులు మరోసారి నమ్మే అవకాశం లేదని తెలిపారు. కార్యక్రమంలో వాల్మీకి రాష్ట్ర నాయకులు శ్రీనివాస్, మధునాయుడు, సర్పంచ్, శేఖర్ ఎంపీటీసీ, భైరాపురం రమణ, రాముడు సర్పంచ్ వీరాపురం, కృష్ణయ్య మాజీ సర్పంచ్, నరేందర్‌నాయుడు మాజీ సర్పంచ్ రామన్ననాయుడు వాల్మీకి సంఘం మండల అధ్యక్షుడు మానవపాడు, మహిందర్ మాజీ సర్పంచ్, నారాయణనాయుడు పాల్గొన్నారు.


ఎస్టీ జాబితాలో చేర్చాలని నినదిస్తున్న వాల్మీకి బోయ నాయకులు.

న్యాయ సేవలపై అవగాహన పెంచుకోవాలి

కొల్లాపూర్: న్యాయ సేవలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని కొల్లాపూర్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తులు ఆర్‌వీఎస్ఎస్ మిథున్ తేజ, జ్యోత్స్న గుంటి అన్నారు. శనివారం పట్టణంలోని ఎస్సీ గురుకుల విద్యాలయంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. న్యాయ సేవా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ సదస్సులో న్యాయమూర్తులు మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులను దుర్వినియోగం చేస్తూ.. ఇతరులకు ఇబ్బందులు కలిగించకూడదన్నారు. హక్కుల ఉల్లంఘన జరిగితే న్యాయస్థానాలను ఆశ్రయించవచ్చన్నారు. న్యాయ సేవల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జ్యోత్స్న, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వసంతరెడ్డి, న్యాయవాదులు భాస్కర్‌రెడ్డి, నిరంజన్, ముబీన్ తదితరులు పాల్గొన్నారు.

రేపు ఎంపికలు

కందనూలు: రాష్ట్రస్థాయి జూనియర్స్ ఖోఖో చాంపియన్‌షిప్ నాగర్‌కర్నూల్ జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లాకేంద్రంలో జిల్లా జట్టు కోసం ఎంపికలు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జ్ నిరంజన్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి రమేష్ శనివారం ప్రకటనలో తెలిపారు. వివరాలకు సంప్రదించాలని సూచించారు.

సెల్ నంబర్లు 94934 50450, 98581 33052లను